RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -203 పేజీలు - 04 వెల - 04/- మంగళవారం 20 మే 2025

# కార్యక్రమాల అమలుకు ఆకస్మిక తనిఖీలు

## క్షేత్రస్థాయిలో ప్రజలకు పథకాలు చేరాలి

- కార్యక్రమాల అమలుకు మళ్లీ ఆకస్మిక తనిఖీలు
- సమీక్షలో అధికారులతో సిఎం చంద్రబాబు



**అమరావతి,మే 19:ఆంధ్ర ప్రగతి:** పథకాల అమలుతీరును, అధికారుల పనితీరును బేరీజు వేస్తానని, ఇందుకోసం మళ్లీ ఆకస్మిక తనిఖీలు తప్పవని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వచ్చే నెల 12 నుంచే ఆకస్మిక తనిఖీలు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై సీఎం సమీక్షించారు. ప్రజా సేవ పథకాల అమలు, సంక్షేమ పథకాల పూర్తిస్థాయి సంతృప్తి ఇంకా కనిపించాలన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సేవల అమలుపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలించారు. పథకాలు,పౌరసేవలపై జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీ ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే సేవల్లో ప్రజలకు పూర్తిస్థాయి సంతృప్తి ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపరచాలని ఆదేశాలు జారీ చేశారు. దీపం లబ్ధిదారులకు ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము ఇచ్చే అంశంపై పరిశీలించాలన్నారు. 'జూన్ 12 తర్వాత ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు జరగొచ్చు. ప్రజలకు అందించే సేవల్లో పూర్తిస్థాయి సంతృప్తి రావాల్సిందే. ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపడాలి. దీపం లబ్దిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము జత అవుతుంది. డాటా అనలిటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. రేషన్ పంపిణీ నాణ్యతపై ప్రజల సంతృప్తి పశ్చిమగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. కొన్ని సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయిలో సంతృప్తి కనిపించాలి. ఆర్టీసీ టాయిలెట్స్, తాగునీటి నిర్వహణ విషయంలో అసంతృప్తి వస్తోంది. త్వరలో డ్వాక్రా మహిళలకు తడి చెత్త నిర్వహణ బాధ్యత, కంపోస్టు తయారీ అప్పగిస్తాం. ప్రభుత్వ సేవల్లో డేటా కీలకం' అని ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సీఎం చంద్రబాబు అన్నారు.

# భారత్ ఏమైనా ధర్మసత్రమా?

- 140 కోట్లమందితో అవస్త పడుతున్నాం...
- : శ్రీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు ఘాటు ప్రశ్న
- శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- భారత్ ప్రపంచ శరణార్థులకు ధర్మశాల కాదని స్పష్టం
- 140 కోట్ల జనాభాతో మేమే సతమతమవుతున్నామన్న జస్టిస్ దత్తా
- ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకేనని ఉద్ఘాటన

2లో



# కడపలో జరిగే మహానాడు విజయవంతం చేద్దాం.!

## -నంద్యాల తెలుగుదేశం పార్టీ

కార్యకర్తలకు రుణపడి ఉన్నాం.

-24గంటలు అందుబాటులోనుంటూ వారి సమస్యలను పరిష్కరిస్తాం.



3లో

# ఉగ్రవాద కదలికలపై ప్రత్యేక దృష్టి

## - సిఎస్, డిజిపిలకు డిప్యూటి సిఎం లేఖ



**అమరావతి,మే 19: ఆంధ్ర ప్రగతి** రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు- చేయాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఆయన లేఖ రాశారు. రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్‌పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. దేశ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా అంతర్గత భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోహింగ్యాలు, స్లీపర్ సెల్స్‌పై దృష్టి పెట్టండని ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమన్నారు. దేశ, ప్రజల భద్రతకు మిగతా 2లో

# ఏపిలో ఘోర రోడ్డు ప్రమాదం..

## - ముగ్గురు దుర్మరణం




**అమరావతి,మే 19:ఆంధ్ర ప్రగతి**ఆంధ్రప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం ఉదయం నంద్యాల జిల్లాలోని ప్యాపిలి మండలం పోదొడ్డి వద్ద వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు మిగతా 2లో

# జివిఎంసిలో తగిన సంఖ్యా బలం ఉంది

- డిప్యూటి మేయర్ ఎన్నిక వాయిదాకు కారణం వేరు
- ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు
- ఎన్నిక వాయిదాపై ఆరా తీసిన నారా లోకేశ్



**అమరావతి,మే 19:ఆంధ్ర ప్రగతి:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) లో తమకు కావాల్సినంత సంఖ్య బలం ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జీవీఎంసీలో డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడింది. ఈ నేపథ్యంలో సోమవారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు.. డిప్యూటీ- మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం కావడానికి ఒక కారణం ఉందన్నారు. గత రాత్రి 11.00 గంటలకు ఆ పదవి జనసేన పార్టీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ పదవి కోసం టీడీపీలో ఆశావాహులున్న మాట వాస్తవమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక ఈ ఎన్నిక వాయిదా పడడానికి కోఆర్డినేషన్ సమస్య కూడా ఒక కారణమన్నారు. అందుకే ఈ ఇబ్బంది వచ్చిందని ఆయన తెలిపారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా వస్తారని తాము ధీమాతో ఉన్నామన్నారు. దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మరోవైపు.. విశాఖపట్నంలో జరగాల్సిన డిప్యూటీ- మేయర్ ఎన్నిక మిగతా 2లో



# వారంపాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు

## - విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడి

**అమరావతి,మే 19:ఆంధ్ర ప్రగతి** రానున్న వారం రోజుల పాటు-రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని చెప్పింది. రాగల 24 గంటల్లో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. బాపట్ల, నంద్యాల, అన్నమయ్య, సత్యసాయి, అనంతపురం, వైయస్ఆర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. గంటకు 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం మిగతా 2లో

# మళ్లీ కోవిడ్ కలకలం

## - నటి శిల్పా శిరోద్కర్‌కు పాజిటివ్



**ముంబై,మే 19: ఆంధ్ర ప్రగతి** కొత్తగా మరోమారు కోవిడ్ విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో తాజాగా కోవిడ్ ఆందోళన కలిగిస్తో ంది. తాను కొవిడ్ బారిన పడినట్టు బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అభిమా నులకు విజ్ఞప్తి చేశారు. శిల్ప త్వరగా కోలుకో వాలని పలువురు అభిమానులు, నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'కొవిడ్ జర్నీ మళ్లీ మొదలైందా?' అంటూ సందేహం వ్యక్తం చేస్తు న్నారు. సింగపూర్, హాంకాంగ్, థాయ్‌లాండ్.. తదితర దేశాల్లో ఇటీ-వల కొవిడ్ కొత్త కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. మహేశ్‌బాబు సతీమణి నమ్రత శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్. ఈ బాలీవుడ్ నటి 'బ్రహ్మ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు. పలు హిందీ సీరియళ్లలో కీలక పాత్రలు పోషించిన ఆమె 'బిగ్‌బాస్ 18' (హిందీ) కంటెస్టెంట్‌గా అందరికీ పరిచయం. ఇదిలావుంటే క్రికెటలర్ ట్రావిస్ హెడ్ కూడా కోవిడ్ బారిన పడ్డట్లు వార్తలు వస్తున్నాయి. మిగతా 2లో

# భూమా కుటుంబం అంటే కార్యకర్తలకు భరోసా.!

## -నాడు భూమా నాగిరెడ్డి...నేడు భూమా బ్రహ్మానందరెడ్డి.

**-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మాట్లాడే అర్హత శిల్పా రవి కి లేదు.**

**-వైసిపి హయంలో ఒక్క మంచి పని చేశారని చెప్పుకోలేని దుస్తితి మీది.**

**-రాష్టంలో,నంద్యాలలో చూపించండి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 19:**
రాయలసీమలో భూమా కుటుంబం ఎక్కడికి వెళ్లినా కార్యకర్తల్లో జోష్ పెరిగిపోతుంది.అధికారంలో ఉన్నా లేకపోయినా ఆ కుటుంబంలోని సభ్యులు కనపడితే చాలు జై భూమా అనే నినాదాలు,ఈలలు,చప్పట్లతో మారుమ్రోగుతాయి.డప్పుల వాయిద్యాలు లేకపోయినా కార్యకర్తలు,అభిమానులు చేసే సందడి చెవులు తూట్లు పడతాయి.భూమా కుటుంబం అంటేనే కార్యకర్తలకు,అభిమానులకు భరోసా.టీడీపీ నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.ఎం.డి.ఫిరోజ్ అధ్వర్యంలో నిర్వహించిన మినీ మహానాడు వేడుకలకు భూమా హాజరయ్యారు.టీడీపీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భూమా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయంలో అయిదు ఏళ్లలో రాష్ట్రంలో,నంద్యాలలో ఒక్క మంచి పని చేశారని చెప్పుకోలేని దుస్థితి వైసిపి నాయకులకు ఏర్పడిందని అన్నారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పడం హాస్యాస్పదం అన్నారు.మీ ప్రభుత్వ హయంలో అయిదు ఏళ్లలో రాష్ట్రంలో,నంద్యాలలో చేసిన అభివృద్ధి చెప్పుకోలేని పరిస్తితి మీదన్నారు.శిల్పా రవి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాట్లాడే అర్హత లేదన్నారు.తెలుగుదేశం పార్టీ ఒకరితో చెప్పించుకునే పరిస్తితి లేదన్నారు.రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళు పెద్దవి చేసుకొని చూస్తే అభివృద్ధి కనపడుతుందని అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు వారానికి ఒకసారి వస్తావు,అధికారం లేనప్పుడు నెలకు ఒక్క రోజు వచ్చే నీకు అభివృద్ధి కనిపించవు అని ఎద్దేవా చేశారు.తెలుగుదేశం అంటేనే కస్టపడి పనిచేసే పార్టీ అన్నారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ప్రజల,కార్యకర్తల సమస్యలు తెలుసుకొని ఒకటొకటి పూర్తిచేస్తున్నారని అన్నారు.టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు కష్టపడతారు తప్ప పదవులకు ఆశపడరన్నారు.తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న అందరికీ అధిష్టానం గుర్తింపు ఇస్తుందన్నారు.కడపలో ఈ నెల 27,28,29 మూడు రోజులు మహా నాడు కు వేలాదిగా కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప రెడ్డి,మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి,కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ రెడ్డి,ఏపి సీడ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఏవీ సుబ్బారెడ్డి,సాగునీటి వినియోగదారుల సంఘం చైర్మెన్ ఇలియాస్ ,డాక్టర్ బాబన్ తదితరులు పాల్గొన్నారు.





# హజ్ యాత్రికులకు ప్రభుత్వ ఏర్పాట్లు.

**-రెండవ విడత లో 906 మంది హజ్ కు.**

**-హైదరాబాద్ నుంచి మూడు విమానాల్లో జెడ్డా కు పయనం.**

**-జెండా ఊపి ప్రారంభించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**-1630 మంది ఏపీ ప్రయాణికులకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి.**





**ఆంధ్ర ప్రగతి అమరావతి మే 19:**
ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్ర -2025 కు బయలుదేరే యాత్రికులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అత్యంత పగడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. హైదరాబాద్ ఎంబార్కేషన్ సెంటర్ నుంచి రెండవ విడతలో 906 మంది ఏపీ ప్రయాణికులు సోమ, మంగళవారాల్లో మూడు విమానాలలో హజ్ యాత్రకు జెడ్డాకు వెళ్తున్నారు. హైదరాబాదులోని లకడికపూల్ సెంటర్లో ఉన్న షా ఫంక్షన్ ప్లాజాలో ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమాన్ని మైనారిటీ మంత్రిత్వ శాఖ, హజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండవ విడత యాత్రకు బయలుదేరి వెళ్లే యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనారిటీ మంత్రిత్వ శాఖ సలహాదారుడు ఎంఎ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష,హజ్ కమిటీ సభ్యులు, తదితరులు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రస్తుత ఏడాది పవిత్ర హజ్ యాత్రకు మొత్తం 1630 మంది యాత్రికులు వెళ్లడం జరుగుతున్నదని అన్నారు. ఇందులో 1170 మంది హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి, 451 మంది బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రం నుంచి, మిగిలిన 9 మంది ఇతర ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి బయలుదేరడం జరుగుతున్నదని వెల్లడించారు.ఈనెల 19,20 వ తేదీలు సోమ,మంగళ వారాలలో మూడు విమానాల్లో మొత్తం 818 మంది హజ్ యాత్రికులు హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ కు వెళుతున్నట్లు తెలిపారు.మరో 88 మంది యాత్రికులు ఈనెల 27 వ తేదీ చివరి విమానంలో హజ్ యాత్రకు వెళ్తున్నట్లు తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ నుంచి కేవలం 72 మంది యాత్రికులు మాత్రమే తమ ఆప్షన్ ఇవ్వడం కారణంగా, సాంకేతిక కారణాల వలన, భారత విమానయాన శాఖ ద్వారా స్పెషల్ చార్టర్ ఫ్లైట్ వసతి కల్పించలేని పరిస్థితితులలో, హజ్ కమిటీ ఆఫ్ ఇండియా, ముంబై ఆ 72 మంది యాత్రికులను హైదరాబాద్ ఎంబార్కేషన్ నుండి బయలుదేరుటకు అనుమతించడం జరిగిందని పేర్కొన్నారు. గత నెలలో మొదటి విడతలో హజ్ యాత్రకు ఏపీ నుంచి 724 మంది యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల నుండి పవిత్ర మక్కా, మదీనా పుణ్య క్షేత్రాలకు వెళ్లడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సురక్షితంగా, క్షేమంగా వారంతా చేరడం జరిగిందని మిగిలిన యాత్రికులకు కూడా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.
ఏపీ హజ్ యాత్రికులకు సంబందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఏలాంటి లోటు పాట్లు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ వెల్లడించారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, వ్యాక్సినేషన్ క్యాంపులు నిర్వహించడమైనదని, కర్ణాటక,తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల హజ్ కమిటీల తో, ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాలు కూడా నిర్వహించి ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించామని తెలిపారు. పూర్తి సహకారాన్ని అందిస్తున్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసర, ఆవశ్యకతలను బట్టి ఏర్పాట్ల ప్రక్రియ పూర్తి చేసి పర్యవేక్షిస్తున్నట్టు వెల్లడించారు. మన రాష్ట్రం నుండే నేరుగా హజ్ కి వెళ్ళేందుకు ఏర్పాట్లు ఉంటే మరింత సౌలభ్యంగా ఉంటుందని ఒక యాత్రికురాలు కోరగా, విజయవాడ ఎంబార్కేషన్ కోరే ప్రతి హజ్ యాత్రికుడికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి తెలిపారు. మైనారిటీ మంత్రిత్వ శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఏంఏ షరీఫ్ మాట్లాడుతూ హజ్ యాత్రికులను సాగనంపే ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.హజ్ యాత్ర ఆధ్యాత్మిక ప్రయాణం మాత్రమే కాదని,సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వాన్ని పెంపొందించే ముఖ్య సందేశమని పేర్కొన్నారు. హజ్ యాత్ర విజయవంతంగా సాగేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారులు, సిబ్బంది సహకారం అందిస్తారని, అందరూ అవసరమైన సహాయాన్ని పొంది యాత్రను దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ ఈవో గౌస్ పీర్, రెండు తెలుగు రాష్ట్రాల మైనార్టీ మంత్రిత్వ శాఖలు, హజ్ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయి)

### ఎపిలో ఘోర రోడ్డు ప్రమాదం..

వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని కర్ణాటక వాసులుగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఉగ్రవాద కదలికలపై ప్రత్యేక దృష్టి

అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని.. రాష్ట్ర వ్యాప్తంగా అంతర్గత భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీకి ఆయన లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా అంతర్గత భద్రతపై జాగ్రత్తలు తీసుకో వాలి' అని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ లేఖలో పేర్కొన్నారు.

### జివిఎంసిలో తగిన సంఖ్యా బలం ఉంది

వాయిదా పడడం.. అందుకు పార్టీ కార్పొరేటర్లు గైర్హాజరు కారణం కావడంపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. ఈ ఎన్నికకు గైర్హాజరైన వారికి నోటీ-సులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆదేశించారు. కొందరిపై చర్యలకు వెనకాడ వద్దని ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వానికి ఆయన కీలక సూచన చేశారు. మరోసారి ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విశాఖపట్నం డిప్యూటీ- మేయర్ ఎన్నిక ఈ రోజు జరగాల్సి ఉంది. కానీ కౌన్సిల్‌లో సభ్యులు మొత్తం 74 మంది ఉంటే.. 54 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ డిప్యూటీ- మేయర్ ఎన్నికకు 56 మంది సభ్యులు అవసరమవుతారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికను మంగళవారం నిర్వహించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంకోవైపు ఈ డిప్యూటీ- మేయర్ ఎన్నికకు కౌన్సిల్ సభ్యులంతా హాజరు కావాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

### వారంపాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు

ఉంది. మరోవైపు తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు కురవనున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. నేడు, రేపు అక్కడక్కడ తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈరోజు కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్ పేట్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ములుగు, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# భారత్ ఏమైనా ధర్మసత్రమా?

## 140 కోట్లమందితో అవస్త పడుతున్నాం... : శ్రీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు ఘాటు ప్రశ్న

**న్యూఢిల్లీ,మే 19:ఆంధ్ర ప్రగతి:** "ప్రపంచంలోని శరణార్థులందరికీ ఆశ్రయం కల్పించడానికి భారతదేశం ఏమీ ధర్మసత్రం కాదు. ఇప్పటికే 140 కోట్ల జనాభాతో మేం ఇబ్బందులు పడుతున్నాం. విదేశీ పౌరులందరినీ చేర్చుకోవడానికి ఇది ధర్మశాల కాదు," అంటూ సుప్రీంకోర్టు ఓ శ్రీలంక జాతీయుడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనకు ఆశ్రయం కల్పించాలంటూ సదరు వ్యక్తి పెట్టుకున్న పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది. ఈ దేశంలో స్థిర నివాసం కల్పించాలనే హక్కు మీకెక్కడిదని ఘాటుగా ప్రశ్నించింది. జస్టిస్ దిపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది.శ్రీలంకలో ఒకప్పుడు క్రియాశీలంగా ఉన్న లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై 2015లో సదరు శ్రీలంక జాతీయుడిని భారత్ లో అరెస్టు చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (%ఖ్యూూ%) కింద 2018లో ట్రయల్ కోర్టు అతడిని దోషిగా నిర్ధారించి, పదేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, 2022లో మద్రాస్ హైకోర్టు ఈ శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్షాకాలం పూర్తయ్యాక దేశం విడిచి వెళ్లాలని, అప్పటివరకు శరణార్థుల శిబిరంలో ఉండాలని ఆదేశించింది.దీంతో, సదరు శ్రీలంక తమిళ జాతీయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తనకు ప్రాణహాని ఉందని, తన భార్యాపిల్లలు ఇక్కడే స్థిరపడ్డారని తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. శిక్ష పూర్తయి దాదాపు మూడేళ్లు కావస్తున్నా తనను ఇంకా నిర్బంధంలోనే ఉంచారని, దేశం నుంచి పంపించే ప్రక్రియ కూడా ప్రారంభించలేదని వాపోయాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ), ఆర్టికల్ 19 (ప్రాథమిక హక్కులు - వాక్ స్వాతంత్ర్యం, సంచార స్వేచ్ఛ వంటివి) కింద తమకు హక్కులున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు.పిటిషనర్ వాదనలపై జస్టిస్ దత్తా తీవ్రంగా స్పందించారు. "భారత్ ధర్మసత్రం కాదు" అని వ్యాఖ్యానించారు. పిటిషనర్‌ను చట్ట ప్రకారమే నిర్బంధంలోకి తీసుకున్నారని, కాబట్టి ఆర్టికల్ 21 ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయని తేల్చిచెప్పారు. "ఇక్కడ స్థిరపడటానికి మీకేం హక్కు ఉంది?" అని కోర్టు సూటిగా ప్రశ్నించింది.తాను శరణార్థినని, శ్రీలంకలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది పదేపదే విన్నవించినప్పటికీ, ధర్మాసనం అంగీకరించలేదు. "భారతదేశం మీ కోసం ఎదురుచూడటం లేదు. మీరు కోరుకుంటే మరో దేశానికి వెళ్లవచ్చు" అని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. చట్టప్రకారం నిర్దేశించిన ప్రక్రియ పూర్తయిన తర్వాత పిటిషనర్‌ను శ్రీలంకకు పంపించాలని అధికారులను ఆదేశించింది.

# నంద్యాలలో అంగరంగ వైభవంగా తిరంగా యాత్ర ర్యాలీ.

## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 18:**
దేశ సరిహద్దులో త్రివిధ దళాల సైనికులు చేస్తున్న పోరాటం, త్యాగాల వల్లే భారత భూభాగంలో మనందరం ఆనందంగా జీవిస్తున్నామని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించిన భారీ తిరంగా యాత్ర ర్యాలీలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో పాటు నంద్యాల పార్లమెంటు సభ్యులు డా. బైరెడ్డి శబరి నంద్యాల నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి, మన భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో ధైర్యంతో భారతదేశం ముందడుగు వేసి భారతీయత చాటి ప్రజలే భారతీయత - ప్రజలే దేశమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగెత్తి చాటాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నమని, భారతీయతకు ఇదొక నిదర్శనమని కలెక్టర్ తెలిపారు. దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగ్నమైన మన సైనికులకు మనమందరం సంఘీభావం తెలపాలన్నారు. తిరంగా యాత్ర ర్యాలీలో స్వచ్ఛందంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారత దేశం ధర్మాన్ని నమ్ముకుందని, భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు, మన శత్రుదేశాలకు స్పష్టంగా అర్థమయ్యేలా నిరూపించారన్నారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వెతికి వెంట బడి తీవ్రవాదుల తలలు తీసే సత్తా ప్రతి భారతీయుడికి ఉందన్నారు.
నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి గాంధీ చౌక్ వరకు భోలో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో ఉత్సహంగా సాగింది. మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న సైనికులు, మాజీ సైనికులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆధ్వర్యంలో సన్మానం చేసారు. యుద్ధంలో అసువులు బాసిన అమర జవాన్ మురళీ నాయక్ కు, పహల్గాం మృతులకు వారు సంతాపం తెలిపారు.
ఈ తిరంగా ర్యాలీలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారటీ పైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తాక్ అహమ్మద్, యువనేత ఎన్ ఎం డీ ఫిరోజ్, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్. జి. రామకృష్ణా రెడ్డి, దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ బాబన్, సెంట్రల్ సివిల్ సప్లయ్ కమిటీ డైరేక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, మాజీ సైనికులు, సైనిక కుటుంబాలు, బార్ అసోసియేషన్, నంద్యాల వైద్యుల సంఘం, పలు విద్యాసంస్థల అధినేతలు, అధ్యాపకులు, ఉపాధ్యాయ , ఉద్యోగ, విద్యార్థి, మహిళా, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, ఎన్ సి సి విద్యార్థులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 20 మే 2025

# మానవతా దృక్పథంతో ప్రజా సమస్యలను పరిష్కరించండి.

## -పిజిఆర్ఎస్ దరఖాస్తులకు ఖచ్చితమైన పరిష్కారం చూపండి.

## -పిజిఆర్ఎస్ కు 213 దరఖాస్తులు.-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే19:**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలు నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే ఏ విధంగా చేస్తే సమస్య పరిష్కారం అవుతుందో ఆలోచించాలన్నారు. స్వీకరించిన ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల వినతులను సక్రమంగా పరిష్కరించని కారణంగా 49 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వీటన్నింటివి నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. విఐపి దరఖాస్తులకు సంబంధించి పెండింగ్ లో వున్న 62 అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి ఇప్పటి వరకు 43.15 శాతం సేకరించడం జరిగిందని పెండింగ్లో ఉన్న డేటాను త్వరితగతిన సేకరించేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు.





గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మన మిత్ర క్యాంపెయిన్ కు సంబంధించి ఇంకా 13,724 పెండింగ్ ఉందని, వర్క్ ఫ్రమ్ హొంకు సంబంధించి 2367 పెండింగ్లో ఉన్నాయని సంబంధిత సర్వేను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే మిస్సింగ్ సిటిజన్స్ కు సంబంధించి 712, సిటిజెన్ ఈకేవైసి 2,34,772 మందికి పెండింగ్ లో ఉన్నాయన్నారు. చిల్డ్రన్ విత్అవుట్ ఆధార్ 7800, హౌసింగ్ ఇమేజ్ జియో కోఆర్డినేట్ కు సంబంధించి 626 పెండింగులో ఉన్నాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

1) దొర్నిపాడు మండలం చాకిరాజువేముల గ్రామ కాపురాస్తురాలు రమాదేవి తన భర్త మరణించి సంవత్సరం అవుతుందని... తనకు ఇద్దరు పిల్లలున్నారని ఎలాంటి జీవనాధారం లేని నాకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2) బేతంచెర్ల మండల కేంద్రంలోని కాపురస్తూరాలు పద్మావతమ్మ తనకు సర్వే నంబర్ 527/1%దీ% లో 0.42 సెంట్లు బేతంచెర్ల బైపాస్ రోడ్డు కు తీసుకున్నారని... సంబంధిత పొలంలో బావి మరియు ఒక రూం ఉందనీ పొలానికి మాత్రమే డబ్బులు మంజూరు చేశారు కానీ బావికి రూంకి డబ్బులు మంజూరు చేయలేదని... నా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

3) కోవెలకుంట్ల మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ రెహమాన్ తనకు సర్వే నంబర్ 55/%ూ3ూ% లో 1.36 సెంట్ల పట్టా భూమి ఉన్నదనీ... సంబంధిత భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు ఆన్లైన్లో, రెవెన్యూ రికార్డులలో పట్టా భూమిగా ఉందనీ... ఆన్లైన్లో నిషేధిత భూమి నుంచి తొలగించవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 213 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# తట్టు-రూబెల్లా నివారణకు టీకా ఒక్కటే మార్గం.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 19:**
తట్టు-రూబెల్ల వ్యాధి నివారణకు టీకా తీసుకోవడం ఒక్కటే మార్గమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక అనంతరం నేషనల్ జీరో మీజిల్స్-రుబెల్లా ఎలిమినేషన్ క్యాంపెయిన్ కార్యక్రమం (2025-26)లో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తట్టు-రూబెల్లా నివారణకు టీకా ఒక్కటే మార్గమన్నారు. 9 నెలల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఎంఆర్-1, ఎమ్ ఆర్-2 వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తట్టు-రూబెల్లా వ్యాధిని రూపుమాపేందుకు గాను నేషనల్ జీరో మీజిల్స్-రుబెల్లా ఎలిమినేషన్ క్యాంపెయిన్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అందుకు గాను 0-5 సం.ల పిల్లలకు తప్పనిసరిగా 3 టీకాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 0-5 సం.ల పిల్లలు 2,34,282 మంది ఉన్నారని అందులో (9-59నెలల) వారికి 27,540 మందికి, రెండవ టీకా 26,410 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. చాలా మంది రెండు టీకాలు మాత్రమే తీసుకొని ఆపేస్తున్నారని అలా కాకుండా మొత్తం మూడు టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అందుకు మొదటి విడత మే 26 నుండి 31 మే వరకు, రెండవ రౌండు 23వ తేది జూన్ నుండి 28 జూన్ వరకు, మూడవ రౌండు జూలై 21వ తేది నుండి జూలై 26వ తేది వరకూ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు జిల్లాలో ఉన్న చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. 2026వ సంవత్సరం లోపు తట్టు, రూబెల్లా వ్యాధిని నిర్మూలించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ఈ మేరకు ఐసిడిఎస్, పంచాయితీ రాజ్, విద్యాశాఖ, రెవెన్యూ శాఖ తదితర లైన్ డిపార్ట్మెంట్లు సహకరించి మూడు విడుతలు గా జరిగే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# మెప్మా ఆధ్వర్యంలోని ఉత్పత్తులను కొనుగోలు చేయండి.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 19:**
మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేసి విక్రయిస్తున్న ఉత్పత్తులను కొనుగోలు చేయాలనిజిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైస్టోర్ యాప్ లో విక్రయిస్తున్న ఉత్పత్తులను ఆన్లైన్ లో ఓపెన్ చేసి జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేసే ఉత్పత్తులను మైస్టోర్ యాప్ ఆన్లైన్ మాధ్యమంలో విక్రయించడం జరుగుతుందని తద్వారా వారికి చేయూత ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ యాప్ లో ఇప్పటి వరకు 1200 వరకు ఉత్పత్తులను నాణ్యమైన పద్ధతిలో తయారు చేసి విక్రయించడం జరుగుతుందన్నారు. మైస్టోర్ లో బుక్ చేసే ఉత్పత్తులను థర్డ్ పార్టీ ప్రతినిధుల ద్వారా వినియోగదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం మైస్టోర్ యాప్ లో విక్రయిస్తున్న ఉత్పత్తులను ఆన్లైన్ లో ఓపెన్ చేసి జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు.

# నిబంధనల ననుసరించి సాధారణ బదిలీలు చేపట్టండి.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 19:**
ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల నిబంధనలను అనుసరించి మాత్రమే జిల్లా అధికారులు తమ పరిధిలోని ఉద్యోగులను బదిలీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక అనంతరం సాధారణ బదిలీలు, స్వచ్ఛఆంధ్ర - స్వర్ణఆంధ్ర తదితర కార్యక్రమాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి,సాధారణ బదిలీలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో, ఆ ఉత్తర్వులలోని నిబంధనలను ఏమాత్రం అతిక్రమించకుండ బదిలీల ప్రక్రియ చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్ర - స్వర్ణఆంధ్ర కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జూన్ మాసంలో నీరు-మీరు అనే థీమ్ తో పల్లె పుష్కరిణి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న ట్యాంకులను అభివృద్ధి చేయడానికి డ్వామా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నీటి తోట్ల చుట్టూ బండ్ పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జనవరి నుండి ఇప్పటి వరకు నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర - స్వర్ణఆంధ్ర కార్యక్రమాల ఫోటోలను అన్ని కార్యాలయాల్లో వాల్ రూపంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలి.

## -మండల, జిల్లా కార్యాలయాల్లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే, 19:**రానున్న 3 రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం వున్న నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమ అనంతరం అధిక వర్షాల పట్ల అధికారులకు కలెక్టర్ పలు ఆదేశాలను జారీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రానున్న మూడు రోజుల్లో జిల్లాలో ఈదర గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో 24/7 సిబ్బందితో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు అందులో ఉన్న సిబ్బంది పేరు, ఫోన్ నెంబరుతో




సహా కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలన్నారు. జిల్లాలో సుమారుగా 25 వేల వరకు మట్టి మిద్దెలు ఉన్నాయని అధిక వర్షాల వల్ల ఇళ్లలో ఉండడం సబబు కాదన్న విషయాన్ని విఆర్ఓల ద్వారా వారికి తెలుపుతూ అందుకు తగ్గ నోటీసులు జారీ చేసి సదురు కాపీని ఇంటికి కూడా అతికించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 21 వాగులు, కాలువలు ఉన్నాయని అందులో గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వాగుల ద్వారా వచ్చే నీరు కుందూ నదిలో కలుస్తున్నందున పరీవాహక ప్రాంతాల పరిసరాలను అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా ఈదురు గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు పడే అవకాశం ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిడుగు పాటు వల్ల ఏ ఒక్కరూ మృతి చెందకూడదనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఏ మండలంలో, ఏ గ్రామంలో పిడుగు పాటు పడే అవకాశం ఉందన్న ఖచ్చితమైన సమాచారం ముందస్తుగా ఇవ్వడం జరుగుతుందని సదరు సమాచారాన్ని గ్రామ స్థాయి వరకు అందజేసి ఏ ఒక్కరూ ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పాడి పశువులను కూడా జాగ్రత్తగా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# కడపలో జరిగే మహానాడు

# కార్యక్రమం విజయవంతం చేద్దాం.!

## -నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉన్నాం.

### -24గంటలు అందుబాటులోనుంటూ వారి సమస్యలను పరిష్కరిస్తాం.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 19:**
మాజీ సండే ఎమ్మెల్యే ఆదివారం మాత్రమే నంద్యాలకు వచ్చి కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.

ఈ నెల 27,28,29న కడప నగరంలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి నంద్యాల నుండి వేలాదిగా తరలివెళ్లి విజయవంతం చేద్దాం అని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఫరూక్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయం ఆవరణలోనంద్యాల నియోజకవర్గ మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల సమిష్టి కృషితోనే తెలుగుదేశం పార్టీ నంద్యాలలో భారీ మెజారిటీతో టిడిపి జెండాను ఎగరవేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి రాష్ట్ర మంత్రి ఎన్ ఎండి ఫరూక్ 43ఏళ్లుగా







పార్టీకి అంకితమై సేవలందిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా అర్ధరాత్రి అపరాత్రి అని తేడాలు చూడకుండా 24 గంటలు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.మాజీ సండే ఎమ్మెల్యే ఆదివారం నంద్యాలకు వచ్చి ఒక రెండు పెళ్లిళ్లకు హాజరై,ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి తమ నాయకుల పై బురద చల్లి తిరిగి తమ వ్యాపారాలు హైదరాబాద్ నగరానికి వెళ్లిపోయారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆదివారమే, ప్రతిపక్షంలోను న్న ఆదివారమే నంద్యాల ప్రజలకు దర్శనం ఇచ్చి కనీస పరిజ్ఞానం లేని మన మాజీ సండే ఎమ్మెల్యే కు కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేసే స్థాయి లేదన్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ సంక్షేమ పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు కుల మతాలకతీతంగా రాజకీయాలకతీతంగా లబ్ధిదారులకు పంపిణి చేయడం జరుగుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఫరూక్ నాయకత్వంలో గతంలో కుంటుపడిన అభివృద్ధిని పరుగులు పెట్టించి నిర్ణయాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామని ఈ సందర్భంగా తెలిపారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన శుభ సందర్భంగా రాయలసీమ ప్రాంతంలోని కడప నగరంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరిగే మహానాడు సభలకు నంద్యాల జిల్లా ప్రజలు వేలాదిగా తరిలివెళ్లి ఈ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అదే విధంగా నంద్యాల నాయకులు మరియు కార్యకర్తల ఆమోదం మేరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చెప్పట్టి నంద్యాలను వేగంగా అభివృద్ధి చెయ్యాలని తీర్మానాలు చేసి జిల్లా కమిటీకి అందజేయడం జరిగింది.అనంతరం ఎన్ ఎండి ఫిరోజ్ చేతులమీదుగా నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులందరికి సన్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి,ఏపి సీడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి,మాజీ ఎమ్మెల్యే భూమా బ్రాహ్మనంద రెడ్డి,మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, నంద్యాల తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ , కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు అడ్వకేట్ రామచంద్ర రావు, ఏ వి ఆర్ ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు సాగునీటి వినియోగదారుల సంఘం చైర్మన్ ఇలియాస్, డాక్టర్ బాబన్, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ రెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్లు మాబు వలి, నాగార్జున, శ్రీదేవి, లీగల్ సెల్ నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు సన్మానం.



**ఆంధ్ర ప్రగతి మహానంది మే 19:**పదవ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనపరిచి అత్యుత్తమ మార్కులు సాధించిన 4 మంది విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. సోమవారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు కె.స్టీఫెన్ పాల్ అలెగ్జాండర్, ఎన్. నాగచరణ్, మురారి సిద్ధార్థ, ఎస్. రామ్ చరణ్ వెంకట్ లుపది,ఇంటర్మీడియట్ విడుదలైన ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. ఇందుకుగాను ఆర్ఎస్ గాజులపల్లె జనసేన నాయకుడు నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో విద్యార్థులను శాలువాలు, మెమెంటోళ్ళతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యలోనూ రాణించాలని సూచించారు. కృషి, పట్టుదలతో పాటు ఏకగ్రత, క్రమశిక్షణతో జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. జనసేన పార్టీ తరఫునుంచి ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జనసైనికులు బోనాసిప్రసాద్, చిన్నకులాయి, కళ్యాణ్, నరసయ్య, మణిగౌడ్, వెంకటేష్, వేణు, శ్రీను, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 67 ఫిర్యాదులు.

**-విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మే 19:**




నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు గారు ఫిర్యాదిదారుల నుంచి 67 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గారు ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

# అంతరించిపోతున్న జాతులను రక్షించడం ప్రతి ఒక్కరి బాద్యత.

**-సామాజిక వేత్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ మే 19:** అంతరించిపోతున్న జాతుల ,మొక్కలు, జంతువులపై హాని కలిగించకుండ రక్షించాలని ప్రతి సంవత్సరం మే మూడవ శుక్రవారం జాతీయ అంతరించిపోతున్న జాతుల దినోత్సవాన్ని జరుపుతున్నారని, అంతరించిపోతున్న జాతులను రక్షించడం యొక్క ప్రాముఖ్యత మరియు వాటిని రక్షించడంలో ప్రతి ఒక్కరు సహాయపడటం కొరకు ఈ దినోత్సవాన్ని నిర్వహించి అవగాహణ కల్పిస్తుందని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పేర్కొన్నారు. మానవ కార్యకలాపాల ఫలితంగా వినాశనాన్ని ఎదుర్కొంటున్న వన్యప్రాణులు ,మొక్కలు మరియు అన్ని జాతుల , జంతువుల గురించి ప్రజలకు అవగాహన అవసరమని దేశంలో కనుమరుగవుతున్న వన్యప్రాణులను అడవి ప్రదేశాలను రక్షించడానికి ప్రతి ఒక్కరి కృషి అవసరమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.మన ప్రాంతం మన రాష్ట్రం , మన దేశంలో అంతరించిపోతున్న జాతుల గురించి మరింత అవగాహణతో వన్యప్రాణులను ప్రభావితం చేసే హానికరమైన కాలుష్య కారకాలైన క్రిమి సంహారకాలు మరియు పురుగుమందుల వాడకాన్ని తగ్గించడం మరియు వన్యప్రాణులు నివసించే ప్రదేశాల లోను నీటిలో ప్రమాదకర రసాయనాలను వేయకుండా చూడాలి. అంతరించిపోతున్న జంతువులు లేదా మొక్కలను వన్యప్రాణుల ను కాపాడి ప్రకృతిని కాపాడుకోవలసిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# ఈ నెల 22 హనుమాన్ జయంతి వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు మే 19:**

ఈ నెల 22న హనుమాన్ జయంతి వేడుకలను ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఐదు కేంద్రాలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన బ్యానరును ధార్మిక సంస్థల ప్రతినిధుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, హొలగుందలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, గోనెగండ్లలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, నందికొట్కూరు లోని శ్రీరామాలయం, జూపాడు బంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ఉదయం శ్రీఆంజనేయ స్వామివారి మూల మూర్తికి పంచామృతాభిషేకం, సింధూరాభిషేకం, ఆకుపూజ, విశేషార్చనలు, హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, సాయంత్రం నాలుగు గంటలకు యువతలో భక్తి భావన కలిగించి, శక్తిఉపాసకులవుటకు స్థానిక భక్తాదులచే శోభాయాత్రలు, ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీనివాసులు, విశ్రాంత జిల్లా వైద్యాధికారి పూజారి మోక్షేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు ప్రాంతాలలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ.

**-అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం.**

**-రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా దాడులు.**

**-సరైన ధృవపత్రాలు లేని సుమారు 44 వాహనాలు 30క్వాటర్ బాటిల్లు స్వాధీనం.**

**-ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 19:**

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా నంద్యాల జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి ఉంచి నేటి తెల్లవారుజామున జిల్లాలోని పలు ప్రాంతాలలో కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రౌడీషీటర్లు నేర చరిత్ర గలవారు అనుమానితుల ఇళ్లను సోదాలు నిర్వహించి అక్రమ మద్యం, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోలీస్ అధికారులు వారితో మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ పోలీసుల మాటలను బేఖాతరు చేసినట్లయితే అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

కార్డెన్ అండ్ సర్చ్ చేసిన పోలీస్ స్టేషన్ ల వివరాలు

ఆత్మకూరు సబ్ డివిజన్ లోని పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఇస్కాల గ్రామం నందు ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 08 మోటార్ సైకిళ్లను మరియు 14 అక్రమ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామం నందు ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ యుగంధర్ మరియు రూరల్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 22 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆత్మకూరు సబ్ డివిజన్ జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని మండ్లెం గ్రామం నందు సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 30 అక్రమ మద్యం క్వార్టర్ బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు కార్డెన్ సెర్చ్ చేసిన పట్టణాలలో/గ్రామాలలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత నేరాలపై అవగాహన కల్పిస్తూ, ఏవరైనా



చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. ప్రజల భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించేందుకే కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించడం జరుగుతుందని ఇవి నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

# గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

**-గిరిజనుల భూముల్లో అక్రమంగా గ్రీన్ కో యాజమాన్యం. -సోలార్ లో భూములు కోల్పోయిన రైతుల ఆవేదన.**

**-గ్రీన్ కో విద్యుత్ ఉత్పత్తి సంస్థపై జిల్లా కలెక్టర్కు ఎల్కే తాండ రైతులు ఫిర్యాదు..**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 19:**

సోలార్ లో భూములు కోల్పోయిన గిరిజన రైతులకు పరిహారం చెల్లించాలంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ మేరకు సోమవారం నంద్యాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎల్కే తాండ రైతులతో కలిసి జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రైతులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా గడివేముల మండలం ఎల్కే తండా గ్రామంలో 1972 లో గిరిజన రైతులకు మజర గ్రామమైన చనకపల్లె పొలిమేర సర్వే నంబర్ 795 797 802 సర్వేల్లో ప్రభుత్వం పట్టా మంజూరు చేశారు. వన్ బి అడంగల్ పట్టా పాస్ పుస్తకాలు అన్ని రైతుల పేరు మీదే ఉన్నాయి అప్పటి నుండి గిరిజనుల తాత ముత్తాతల కాలం నుండి భూములను వ్యవసాయం చేసుకుంటూ సాగు చేసుకుంటు ఆ భూమి మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు.

2023 సంవత్సరంలో గ్రీన్ కో ప్రాజెక్ట్ సోలార్ విద్యుత్



ఉత్పత్తి సంస్థకి అప్పటి తాసిల్దార్ శ్రీనివాసులు గిరిజన రైతుల పొలాలను సోలార్ కంపెనీ వాళ్లకు అప్పగించడం జరిగింది. 2023 నుండి ఇప్పటిదాకా రైతులకు ఎలాంటి పరిహారం ఇవ్వకపోగా వారి పైన దౌర్జన్యాలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రైతుల అనుమతి లేకుండా మా పేర్ల మీద ఉన్న 25 ఎకరాల భూమిని గ్రీన్ కో కంపెనీ వాళ్ళ పేరుమీద మార్చుకున్నారు. ఇదేమిటని అధికారులను ప్రశ్నిస్తే దిక్కున చోట చెప్పుకోండి అంటూ గడివేముల తాసిల్దార్ వ్యవహరిస్తున్నారన్నారు. దిక్కుతోచక హైకోర్టును ఆశ్రయించారు.

పట్టా పాస్ బుక్కు వన్ బి అడంగల్ పరిగణలోకి తీసుకున్న హైకోర్టు గిరిజనుల భూమి మీద ఎలాంటి నిర్మాణాలు, కట్టడాలు, పనులు చేయొద్దని నిలుపుదల చేయాలంటూ హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినా కోర్టు ఉత్తర్వులను లెక్కచేయకుండా ధిక్కరిస్తూ పొలాల్లో దిగి సోలార్ పనులు సాగిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. హైకోర్టు ఉత్తర్వులతో మాకు పని లేదంటూ సోలార్ యజమాన్యం, అధికారులు ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఎలాగైనా మాకు న్యాయం చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ ను పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేశామన్నారు.

8 మంది రైతులు 25 ఎకరాల వ్యవసాయ భూమిని దౌర్జన్యంగా వారి పేరిట ఆన్లైన్లో ఎక్కించుకొని మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని గిరిజనులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గిరిజన రైతులు మొరపెట్టుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కేతాండ రైతులు ఉన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య కలలుగన్న సమసమాజ స్థాపనకై పాటుపడాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 19:**

నంద్యాల పట్టణంలో కామ్రేడ్. పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి సభ లో పాల్గొని సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వర్ధంతి సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి. నరసింహ, కె. మహమ్మద్ గౌస్, పి. వెంకటలింగం, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి, భాస్కరాచారి, జైలాన్ తో పాటు ప్రజాసంఘాల నాయకులు సుబ్బారావు, శివలింగం,రామాంజనేయులు, బాలదుర్గన్న సునీత, షమీమ్, లలితమ్మ, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఈ వర్ధంతి సభకు పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు అధ్యక్షత వహించగా అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు లు మాట్లాడుతూ.. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య సుందరరామిరెడ్డిగా పుట్టి సమాజంలో ఉన్న అణగారిన వర్గాలకు అందరి




అభివృద్ధికై పాటుపడి సుందరయ్యగా పేరు మార్చుకుని, స్వాతంత్ర ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని నినాదాన్ని ఇచ్చి బ్రిటిష్ వారి నుండి ప్రభుత్వం చేతులు మారుతుంది తప్ప పేద ప్రజల స్థితిగతులు అభివృద్ధికై ప్రభుత్వ పాలన సాగడం లేదని పోరాడటమే సంపూర్ణ స్వాతంత్రాన్ని తీసుకురాగలమని, ప్రభుత్వాలను మార్చగలమని ప్రజలకు పిలుపునిచ్చిన గొప్ప మేధావి పుచ్చలపల్లి సుందరయ్య ని, లోక్సభలో మొట్టమొదటి ప్రతిపక్షనేతగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశంలో ఉన్న వారందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం సొంత ఆస్తులను మొత్తం దానం చేసిన మహోన్నతుడని, అయన కలలుగన్న సమసమాజ స్థాపనకై ప్రతి ఒక్క పార్టీ సభ్యుడు నడుం బిగించి పోరాటాలకు సిద్ధం కావాలని, సమాజ మార్పులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రస్తుతమున్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులకు రైతులకు ప్రజలకు అనేక ఇబ్బందులను కలిగించేలా పాలన సాగిస్తుందని ఈ దేశంలో ఉన్న ప్రజలందరికీ అన్ని సమపాల్లో దొరికినప్పుడు మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుందని అటువంటి సమాజం రావాలంటే ప్రస్తుతం ఉన్న సమాజాన్ని మార్చక తప్పదని భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కమిటీ సుందరయ్య కలలుగన్న సోషలిస్టు రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేసి పోరాటానికి సిద్ధమై సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వాడ వాడలా వీధిలో ప్రజాసంఘాలు నిర్మించి సమస్యల సాధనకై కృషిచేసి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేయడమే పనిగా పార్టీ కార్యకర్త సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి.



**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 19:**

ఈ నెల 21వ తేది నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో అందరి చేత యోగ నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్, అంతర్జాతీయ యోగా దినోత్సవం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో అందరి చేత యోగ నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయడంతో పాటు అందరికీ ఆహ్వాన కార్డులు అందజేయాలని డిఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు. ఇండోర్ స్టేడియంతో పాటు పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున శానిటేషన్ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అదే విధంగా యోగ డే కోసం చక్కటి బ్యాక్ డ్రాప్ ఏర్పాటు చేసి కర్టెన్ రైజర్స్ సిద్ధం చేయాలని డిఎస్డిఓ, డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమీషనర్ లను ఆదేశించారు. అలాగే కార్యక్రమంలో యోగ అసోసియేషన్ సభ్యులు, విద్యార్దులను, యోగా కోచ్ లను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. నెల రోజుల పాటు జరిగే యోగ కార్యక్రమాలకు జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలసి వుందన్నారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ స్టేట్ ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూప్ ద్వారా రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రాజెక్టుల్లో పురోగతి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. 50 కోట్లకు పైబడి ఉన్న ప్రాజెక్టులను నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈ సమీక్ష ద్వారా వివిధ శాఖలకు సంబంధించిన అంశాలు నేరుగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న ప్రాజెక్టులో జిల్లా కలెక్టర్ నేరుగా సమీక్ష నిర్వహించి పురోగతి సాధించాలన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈ నెల 21వ తేది నుండి ప్రారంభించి నెల మొత్తం జూన్ 21వ తేది వరకు యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ అనే నినాదంతో వివిధ కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖపట్నంలో పాల్గొని ప్రారంభించడం జరుగుతుందన్నారు. యోగ మన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అందుకు ఈ కార్యక్రమాల్లో ప్రజలను, విద్యార్థులను, యువతను పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజా అభిప్రాయం)కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సదుపాయాలు, పౌర సేవలపై వారు సంతృప్తిగా ఉన్నారా లేదా అని ఎప్పటికపుడు కలెక్టర్లు సమీక్ష నిర్వహించుకోవాలన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల అభిప్రాయాన్ని సంతృప్తికరంగా ఉండే విధంగా క్రింద స్థాయి అధికారులతో చర్చించి ప్రభుత్వం పట్ల ప్రజల మన్ననను చూరగొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.